727) నాట

ప॥ ఈతడే రఘురాముడీతడే కాంగవీరుడు । యీతడు చేసిన చేత లెన్నియైనా కలవు ॥

చ॥ ఖరదూషణాదులను ఖండతుండములసేసె । అరుదుగా వాలి నొక్కయమ్ముననేసె ।
సరవి కొండలచేత సముద్రము బంధించె । ఇరవై విభీషణునికిచ్చె లంకారాజ్యము ॥

చ॥ కూడపెట్టి వానరుల, కుంభకర్ణాదిదైత్యుల । తోడనే రావణుజంపె దురము గెల్చె ।
వేడుకతో సీతాదేవి కూడెను పుష్పకమెక్కె । యీడు జోడై సింహాసన మేలె నయోధ్యలోన ॥

చ॥ పుడమియంతయు గాచె పొందుగా తనంతలేసి- । కొడుకుల గాంచెను కుశలవుల ।
యెడయక శ్రీవేంకటేశుడై వరములిచ్చె । అడరి తారకబ్రహ్మమై ఇదె వెలసె ॥